ఆర్.ఓ.సి.నెం.రెవెన్యూ.1/8560/సకాని(రె)/2018 తేది: -12-2018

పశ్చిమ గోదావరి జిల్లా, లక్కవరం గ్రామం, జంగారెడ్డి గూడేం మండలం నందలి తిరుమల తిరుపతి దేవస్థానమునకు చెందిన వ్యవసాయ భూములు కౌలు/లీజు వేలము ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, లక్కవరం గ్రామం, జంగారెడ్డి గూడేం మండలం నందలి తిరుమల తిరుపతి దేవస్థానమునకు చెందిన వ్యవసాయ భూములు లెక్కదాఖలా ఎక.10.00 సెంట్లు విస్తీర్ణము కలిగిన ఈ క్రిందకనబరచిన సర్వే నంబరు కలిగిన భూములను ఏప్రిల్ -2019 నుంచి మార్చ్ –2020 సంవత్సరమునకు కౌలు/లీజు కై ఇవ్వడానికి తిరుమల తిరుపతి దేవస్థానముల సంయుక్త కార్యనిర్వహణాధికారి గారు నిర్ణయించారు. ఈ భూముల కౌలు నందు ఆసక్తియున్న వారినుంచి సీల్డు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండర్ సహిత వేలం లక్కవరం గ్రామపంచాయతీ కార్యాలయము నందు తేది:..17-4-2019..... ఉదయం: 10:30 గంటలకు నిర్వహించబడును.

| క్రమ సంఖ్య | గ్రామం పేరు | సర్వేనెం. | భూ విస్తీర్ణము ఎక. సెంట్లు | నిర్ణయించిన ఇ.ఎం.డి.ధరావత్తు మొత్తము (రూ.) |
|---|---|---|---|---|
| 1 | లక్కవరం | 394 | 10.00 | 5000.00 |

టెండరు ఫారములు (దరఖాస్తు) కావలసిన వారు రూ.200/- (అక్షరాల రూపాయలు రెండువందలు మాత్రమే) మరియు జి.ఎస్.టి. 12% కలిపి మొత్తము రూ.224/- తిరుపతిలో చెల్లుబాటు అయ్యేవిధంగా కార్యనిర్వహణాధికారి, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి వారి పేరున తీసిన డిమాండు డ్రాఫ్టు ను సమర్పించి సహాయ కార్యనిర్వహణాధికారి (రెవెన్యూ), తిరుమల తిరుపతి దేవస్థానముల పరిపాలనా భవనము, తిరుపతి వద్ద నుంచి లేదా మేనేజరు, తిరుమల తిరుపతి దేవస్థానముల కళ్యాణమంటపము, జంగారెడ్డి గూడేం వారి నుండి తేది: ...17-4-2019... ఉదయం 10-30 గంటల వరకు లేక వేలము ప్రారంభించే ముందు వరకు వద్ద పొందవచ్చును.

నింపబడిన/పూరించిన సీల్డు టెండరు ఫారములు మేనేజరు, తిరుమల తిరుపతి దేవస్థానముల కళ్యాణమంటపము, జంగారెడ్డి గూడేం నందు లేక వేలము ప్రారంభించే ముందు వరకు స్వీకరించబడును.

తిరుమల తిరుపతి దేవస్థానము వారు నిర్ణయించిన ప్రకారం ఇ.ఎం.డి. కొరకు డిడి లను జతపరచకుండా సమర్పించిన/దాఖలు చేసిన దరఖాస్తులు నిర్ణీత దినము, సమయము దాటినా తరువాత సమర్పించిన / అందిన టెండరు దరఖాస్తులు / తిరుమల తిరుపతి దేవస్థానములు నిర్దేశించిన నియమ నిబంధనలు పాటించకుండా సమర్పించిన దరఖాస్తులు తిరస్కరించబడును.

ఎట్టి కారణములు చూపకుండా ఏ స్థాయిలోనైనా/సందర్భములోనైనా ఈ బహిరంగ వేలమును ఆమోదించుటకు గాని/తిరస్కరించుటకుగానీ/వాయిదా వేయుటకు గానీ / టెండరు నిర్వహణ స్థలము మార్పు చేయుటకు గాని తిరుమల తిరుపతి దేవస్థానముల యాజమాన్యమునకు సంపూర్ణ అధికారము కలదు.

Sd/-పోలా భాస్కర్
సంయుక్త కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు,తిరుపతి

//పంపడమైనది//

20/3/19
సహాయకర్యనిర్వహణాదికారి(రెవిన్యూ)

20/3/19 20/3/19